Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
స్పాట్ ఎడిషన్
epaper.telanganaveena.com హైదరాబాద్ ఆదివారం 23.02.2025

# యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురం..

## ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి




తెలంగాణవీణ,యాదగిరి గుట్ట

తెలంగాణలో అతిపెద్ద ఆలయంగా ప్రసిద్ధి చెందిన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వర్ణ విమాన గోపురాన్ని సీఎం రేవంత్ రెడి దంపతులు ఆవిష్కరించారు. వానమామలై మఠం 31వ పిఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో మహాకుంభాభిషేక సంప్రోక్షణల మధ్య ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పంచకుండాత్మక నృసింహ మహాయాగం నిర్వహించి స్వర్ణ విమాన గోపుర ప్రతిష్టాపన మహోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. గోపురం మహాసంప్రోక్షణకు 40 జీవనదుల జలాలతో అభిషేకించి సంప్రోక్షణ చేశారు. అనంతరం స్వర్ణ విమాన గోపుర ఆవిష్కరణ క్రతువును వైదిక బృందం వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించింది. అనంతరం గర్భగుడిలో సీఎం రేవంత్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వాదం ఇచ్చారు. అద్భుత కృష్ణ శిల్పకళా వైభవంతో నిర్మితమైన యాదగిరిగుట్ట ఆలయం నేటి నుంచి స్వర్ణమయ శోభితమైన భక్తులను కనువిందు చేయనుంది.

# మొదటి మ్యాచ్‌లోనే విజయంతో జోష్‌లో టీమిండియా

20 ఓవర్లలో పాకిస్తాన్ రెండు వికెట్లకు 79 పరుగులు చేసింది. సౌద్ షకీల్, మహ్మద్ రిజ్వాన్ క్రీజులో ఉన్నారు. ఇమామ్ ఉల్ హక్ 10 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రనౌట్ అయ్యాడు. అక్షర్ పటేల్ డైరెక్ట్ త్రో ద్వారా అవుట్ అయ్యాడు.

తెలంగాణవీణ,జాతీయం

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈరోజు దుబాయ్ వేదికగా చిరకాల ప్రత్యర్థులు భారత్, పాక్ తలపడనున్నాయి. మరికొన్ని గంటల్లో దాయాదుల పోరు ప్రారంభం కానుంది. ఇక ఓపెనింగ్ మ్యాచ్‌లోనే ఓటమి పాలైన ఆతిథ్య పాకిస్థాన్‌కు ఈ గేమ్ చాలా కీలకం. ఇందులో ఓడితే పాక్ సెమీస్ అవకాశాలు దాదాపు ముగిసినట్టే. అందుకే ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే కసితో పాక్ బరిలోకి దిగుతోంది. మరోవైపు టీమిండియా తాను ఆడిన మొదటి మ్యాచ్‌లోనే విజయంతో మంచి జోష్‌లో ఉంది. ఇక ఇరు జట్ల బలబలాలను పరిశీలిస్తే భారత్ కే ఫేవరెట్ గా కనిపిస్తోంది. అయితే, పాక్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు. ఆ జట్టు ఎప్పుడు ఎలా ఆడుతోంది చెప్పలేం ఈరోజు పిచ్ ప్రారంభంలో బౌలర్లకు అనుకూలంగా ఉంటుందని అంచనా. సీమర్లు పోటీలో పెద్ద పాత్ర పోషించే అవకాశం ఉంది. ఆట కొనసాగుతున్న కొద్దీ బ్యాటింగ్ సులభతరం అవుతుందని అంచనా. ఇక 50 ఓవర్ల మ్యాచ్‌లో మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారు. అందువల్ల టాస్ గెలిచిన కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.ఈరోజు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో వర్షం పడే అవకాశం కేవలం 1 శాతం మాత్రమే ఉంది. అంటే భారత్, పాక్ మధ్య పూర్తిగా 100 ఓవర్ల మ్యాచ్ జరుగుతుంది. మేఘావృతమైన ఆకాశం ఉంటుందని దుబాయ్ వాతావరణ శాఖ వెల్లడించింది.




# యూట్యూబర్ లోకల్ బాయ్ నాని అరెస్ట్..!



బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసినందుకు నానిపై కేసు నమోదు

నాని బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనర్

సజ్జనార్ పోస్టుతో లోకల్ బాయ్ నాని కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు

# అజిత్‌కు తప్పిన ప్రమాదం..

## పల్టీలు కొట్టిన కారు

హీరో అజిత్‌కు మరోసారి ప్రమాదం.. గాల్లో పల్టీలు కొట్టిన కారు.. అభిమానుల్లో ఆందోళన

తెలంగాణవీణ, సినిమా



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ ఈ మధ్యన కార్ రేసింగుల్లోనూ పాల్గొంటున్నాడు.

ఓవైపు హీరోగా సినిమాలు చేస్తూనే మరోవైపు బైక్, కార్ రేసింగుల్లో పాల్గొని సత్తా చాటుతున్నాడు.
అయితే అజిత్ వరుసగా ప్రమాదాల బారిన పడడం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది.
కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ స్పెయిన్‌లో జరుగుతున్న రేసింగ్‌లో ఆయన కారు ప్రమాదానికి గురైంది.

మరో కారును తప్పించే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అజిత్ వాహనం ట్రాక్‌పై పల్టీలు కొట్టింది.

ప్రమాదం జరిగిన వెంటనే అజిత్ తన కారు నుంచి క్షేమంగా బయట పడినట్లు వీడియోలో కనిపించింది. హీరోకు ఎలాంటి గాయలు కాకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# కొడుకును కాపాడబోతు విద్యుత్ షాక్ కు గురైన తండ్రి మృత్యువాత

తెలంగాణవీణ,మేడ్చల్ జిల్లా



★ పొలంలోయూరియ చళ్ళుతుండగా ఘటన

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని బలికొంది. వ్యవసాయ పొలంలో యూరియ మందు చళ్ళుతుండగా కొడుకుకు విద్యుత్ షాక్ తగలగా కాపాడే ప్రయత్నంలో తండ్రి మృత్యువాత పడిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు.... మూడుచింతలపల్లి మండలం అనంతారం గ్రామానికి చెందిన బుద్ది వెంకటేష్( 40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. యూరియ మందు చల్లెందుకు పొలానికి వెళ్లగా ఆదివారం కావటంతో ఇంటివద్దే ఉన్న కొడుకు బుద్ది సృజన్ తండ్రితో కలిసి పొలానికి వెళ్ళాడు. తండ్రికి సాయంగా యూరియ మందు చళ్ళుతున్న తండ్రికి గణపలతో అందిస్తున్నాడు. ఈ క్రమంలో వరి గట్టు( వరం) పై నడుస్తుండగా పొలంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లు కొడుకు ఎత్తుకున్న మందు గంపకు తగలింది. ఒక్కసారిగా అరుస్తూ కేకలు వేస్తున్న సృజన్ ను చుసి తట్టుకోలేక కాపాడే ప్రయత్నం చేసాడు. కొడుకును కాపాడే ప్రయత్నంలో తండ్రికి విద్యుత్ షాక్ తగిలి వికతజీవిగా కనిపించడు. విషయాన్ని గుర్తించిన స్థానికులు వైద్య సేవల నిమిత్తం అస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఈ ప్రమాదంలో కొడుకు సృజన్ కు బుజము పై ఎముక విరుగగా చికిత్స పొందుతున్నట్లు సమాచారం. విద్యుత్ వైర్ల సమస్య పై విద్యుత్ అధికారులకు సమాచారం, పిర్యాదులు చేసిన స్పందించలేదని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వాపోతున్నారు. గ్రామసభల్లోను, ప్రజా పాలన సభలోనూ ఈ సమస్య ను వివరించిన రైతుల ప్రాణాలతో విద్యుత్ అధికారులు చెలగాటం ఆడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా విద్యుత్ సమస్య పరిష్కరించి రైతులతో పాటు భాదిత కుటుంబాన్ని ప్రభుత్వం, విద్యుత్ అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.